సాక్షి సిద్దిపేట

గురువారం । 27 । జూలై । 2023



రోగులకు ఆశాదీపం

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. జూలై 1 నుంచి 134 ఉచిత రక్త పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చారు. 8లో..



ధరణి రద్దు చేస్తాం

8లో..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని రాజ్యసభ మాజీ సభ్యుడు వీ హన్మంత రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీసీలకు ప్రాధా న్యత లేకుండా పోయిందని విమర్శించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): 2022–23 విద్యాసం వత్సరంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వ హిస్తున్న వారు అర్హులన్నారు. ఆగస్టు 1లోగా దరఖాస్తులు మండల విద్యాధికారి కార్యా లయంలో అందించాలన్నారు. పూర్తి వివరా లకు డీఈఓ ఆఫీస్‌లో సంప్రదించాలన్నారు.

న్యూస్‌రీల్

నేటి నుంచి సిటీ పోలీస్ యాక్ట్

సిద్దిపేటకమాన్: పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుంచి సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉం టుందని సీపీ శ్వేత తెలిపారు. ఆగస్టు 3వ తేదీ వరకు నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహించ రాదని సూచించారు. సౌండ్ వినియోగంపై ఉన్న నిషేధాజ్ఞలు కొనసాగుతాయని సీపీ పేర్కొన్నారు.

1న మల్లన్న ఆలయంలో వేలం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికా ర్జున స్వామి ఆలయంలో ఆగస్టు 1న తలనీ లాల సేకరణ, కొబ్బరికాయలు విక్రయానికి లైసెన్సు పొందేందుకు సీల్డు టెండర్ కమ్ బహి రంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదిం చాలని సూచించారు.

హుండీ లెక్కింపు వాయిదా

కొమురవెల్లి ఆలయంలో గురువారం నిర్వహిం చాల్సిన హుండీ లెక్కింపును వాయిదా వేస్తు న్నట్లు ఈవో తెలిపారు. వర్షాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

హాఫ్‌మారథాన్ రన్‌కు న్యాయమూర్తి రిజిస్ట్రేషన్



రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చూపుతున్న న్యాయమూర్తి టి.రఘురాం

సిద్దిపేటకమాన్: సిద్దిపేట రంగనాయక్ సాగర్ ప్రాజెక్ట్ పై ఆగస్టు 6న నిర్వహించనున్న హాఫ్ మారథాన్ రన్‌లో పాల్గొనడానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.రఘురాం బుధవారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అదేవిధంగా ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్ జడ్జి యం.భవాని, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి స్వాతిరెడ్డి, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్రావణి కూడా పేరు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ దేవారెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి, మహిళా పోలీసు స్టేషన్ సీఐ దుర్గ, పబ్లిక్ ప్రాసి క్యూటర్ వెంకటలింగం, సిద్దిపేట రన్నర్స్ అ సోసియేషన్ అధ్యక్షుడు బాపిరెడ్డి పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేయొద్దు



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఇరిగేషన్ ఏఈ అరుణ్‌కుమార్, ఆర్ఐ నాగరాజు హెచ్చరించారు. జగదేవ్‌పూర్‌లోని రెడ్డమైన చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో కొందరు మట్టి పోశారని సమాచారం అందడంతో బుధవారం అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుకు సంబంధించి 3 సర్వే నంబర్లలో మొత్తం 18 ఎకరాలు ఉంటుందని తెలిపారు. ఎఫ్‌టీఎల్ పట్టా ఉన్న అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యక్ర మాలు, మట్టి తీయడం, పోయడం చేయ రాదని సూచించారు. ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సత్యనా రాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ నూతన సేవలు

సిద్దిపేటకమాన్: ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ టీ9–30 పేరుతో నూతన సేవలు గురు వారం నుంచి అందుబాటులోకి తీసుకురాను న్నట్లు సిద్దిపేట ఆర్టీసీ డీఎం సుఖేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. టీ9–30 పేరుతో పల్లె వెలుగు బస్సుల్లో రూ.50 చెల్లించి 30 కిలోమీ టర్ల పరిధిలో అప్ అండ్ డౌన్ ప్రయాణిం చవచ్చని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఈ వెసులుబాటు ఉం టుందన్నారు. అదేవిధంగా టీ9–60 పేరుతో రూ.100 చెల్లించి 60 కిలోమీటర్ల వరకు ప్రయా ణించవచ్చని డీఎం తెలిపారు.

ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఖాళీ స్థలంతో పాటు, గృహాలను నిర్మించి ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్‌లో మాది రిగా సిద్దిపేటలో జర్నలిస్టులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టులకు రూ.20 లక్షల బీమా చేయిస్తానని శ్రీకాంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉపేందర్‌రావు, నరేష్, శివకుమార్, నరసిం హారెడ్డి, మార్కండేయులు పాల్గొన్నారు.

వాగులు దాటేదెలా?

జిల్లాలోని లోలెవల్ వంతెనలతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాలకు ప్రధాన రహదారులపై ఉన్న బ్రిడ్జిల మీదుగా వరద నీరు ప్రవహించి ప్రజలు అవ స్థలు పడుతున్నారు. వరద ఉధృతి తెలియక అత్యవసర పరిస్థితిలో వాటిని దాటే ప్రయత్నంలో చాలామంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వీటిపై హైలెవల్ వంతెనలు నిర్మిస్తే ఇబ్బం దులు తొలుగుతాయని తెలిసినా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

– సాక్షి, సిద్దిపేట



నంగనూర్ మండలం ఖాతా గ్రామం వద్ద మోయతుమ్మెద వాగు పరుగులు

- లోలెవల్ వంతెనలతో అవస్థలు
- వానొస్తే రోడ్లపై వరద నీరు
- రోజులతరబడి రాకపోకలు బంద్
- ఆందోళనలో సమీప గ్రామాల ప్రజలు
- హైలెవల్ వంతెనలు నిర్మించాలని వేడుకోలు

బుర్జకుంట వాగు



చేర్యాల మండలం వేచరేణి గ్రామ వద్ద ఉన్న బుర్జ కుంట వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో వేచరేణి నుంచి పడమటి గుంటూరుపల్లి వైపు వెళ్లే రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి సంబంధించిన వైకుంఠధామాన్ని వాగు అవతల నిర్మించారు. మంగళవారం వేచిరేణికి చెందిన బాలయ్య మృతిచెందాడు. వాగునీళ్లలో నడుచుకుం టూ వెళ్లి ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ వాగు ఏడాదిలో ఆరు నెలల పాటు పారుతుం ది. వాగుపై వంతెన నిర్మాణం కోసం రూ 1.90కోట్లు మంజూరైనా పనులు మొదలు కాలేదు.



వానొస్తే ఇబ్బందులే

దుల్మిట్ట మండలంలోని లింగాపూర్ చెక్ డ్యాం కాజ్‌వే 2019లో ధ్వంసమైంది. దీంతో జల్లగూడెం వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వీరు లింగా పూర్ గ్రామానికి పెన్షన్, రేషన్ బియ్యం, ఇతర పనుల కోసం వెళ్లాలంటే గాగిల్లాపూర్, నర్సాయిప ల్లి, రాంపూర్, ఆకునూరు మీదుగా 25 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. లేదా గాగిల్లాపూర్, వల్లంపట్ల, బైరంపల్లి, దుల్మిట్ట మీదుగా లింగాపూర్ వెళ్లాలి. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రారంభంకాని పనులు



చేర్యాల మండల పరిధిలోని కడవేర్గు గ్రామ శివారులో లోలెవల్ బ్రిడ్జి స్థానంలో తాత్కాలిక వం తెన నిర్మాణం కోసం రూ10లక్షలు మంజూరు అయ్యాయి. పనులకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాద గిరిరెడ్డి శంకుస్థాపన చేశారు. సంవత్సరం అవుతున్నా ఇంకా పనులు ప్రారంభించలేదు. దీం తో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. ఇప్పటికైనా అధికారులు పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

మూడు గ్రామాలకు అవస్థలు



చేర్యాల మండలం తాడూరు గ్రామ శివారులోని లోలెవల్ బ్రిడ్జి పైనుంచి వాగు నీరు ప్రవహిస్తోంది. దీంతో తాడూరు, చిట్యాల, దానంపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. 2011 సంవత్సరం లో ఈ వాగు ప్రాంతంలో కళాశాల విద్యార్థినులు కొట్టుకుపోతుండగా పోలీసులు కాపాడారు.

ఉధృతంగా మోయతుమ్మెద వాగు

హన్మకొండ–సిద్దిపేట ప్రధాన రహదారి బస్వాపూర్ సమీపంలో మోయతుమ్మెద వాగు లోలెవల్ వం తెన పైన నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. జాతీయ రహదా రిగా గుర్తించడంతో ఇటీవల రోడ్డు నిర్మాణ పనులు ఆ శాఖ చేపట్టింది. ఇంకా బ్రిడ్జి నిర్మాణం ప్రారం భించలేదు. ఇప్పటికైనా అధికారులు బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఏడేళ్లయినా పూర్తి కాలె..



ఏడేళ్లవుతున్నా కొత్త బ్రిడ్జి నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. వానా కా లంలో పాత బ్రిడ్జి పై నుం చి వరద పారుతుంటే రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతుంది. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ఇబ్బంది తొలగించాలి.

–బాల్ నర్సయ్య అల్వాల, మిరుదొడ్డి

కాజ్ వే నిర్మించాలి



వర్షాకాలంలో ఇతర గ్రామాలతో సంబంధాలు ఉండవు. కాజ్‌వే లేకపోవ డంతో 25 కిలోమీటర్లు తిరిగిపోవాలి. ప్రస్తుత వర్షానికి రెండు రోజులుగా కరెంట్ లేదు. అధికారులను అడిగితే అంత దూరం తిరిగి రాలేమంటున్నారు. స్పందించి కాజ్ వే నిర్మించి సమస్య తీర్చాలి.

– ముక్కెర నాగరాజు, జల్లగుడెం, దుల్మిట్ట

పూర్తి కాని నిర్మాణం



మిరుదొడ్డి మండలం అల్వాల శివారు కూడవెల్లి వాగు పై ఉన్న హై లెవల్ వంతెన నిర్మాణానికి ఆర్అండ్‌బీ రూ.4కోట్ల నిధులు మంజూరు చేసింది. దీనికోసం జూలై 6, 2015న నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థల వివాదం కారణంగా పిల్లర్ల దశలోనే నిర్మాణం ఆగిపో యింది. దీంతో ఏళ్లు గడిచినా బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. ప్రస్తుత వర్షాలకు శిథిలావస్థలో ఉన్న పాత లో లెవల్ బ్రిడ్జి పై నుం చి వరద నీరు పోటెత్తడంతో వాహన రాకపోకలు నిలిచిపోతున్నాయి. కాగా గతేడాది వాగు దాటు తున్న క్రమంలో ఓ వ్యక్తి వరదనీటిలో గల్లంతై మృతిచెందాడు.

నత్తనడకన పనులు



మండపల్లి నుంచి దర్గపల్లి చిన్నకోడూర్ మండలం సికింద్లపూర్ మధ్యలో పారే వాగు పై జూన్ 2022లో రూ.7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం స్లాబ్ లెవల్ పనులు జరు గుతున్నాయి. ఏడాది కాలంగా పనులు నత్తనడ కన సాగుతున్నాయి. ప్రస్తుతం వాగు ఉధృతం గా ప్రవహిస్తుండటంతో దర్గపల్లి గ్రామపంచా యతీ, పోలీసులు రోడ్డును మూసివేశారు. దీం తో ఈ మార్గంలో కరీంనగర్ వెళ్లే ప్రయాణికులు ఇతర మార్గాల మీదుగా పోవాల్సివస్తోంది.

కాంట్రాక్టర్‌కు నోటీసు ఇచ్చాం

చేర్యాల మండలం వేచరేణి దగ్గర బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి టెండర్ పిలిచాం. అగ్రిమెంట్ అయినప్పటికీ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు. ఇప్పటికే రెండు మార్లు నోటీసులు జారీ చేశాం. అక్టోబర్ 11వ తేదీ వరకు పూర్తి చేయాల్సి ఉంది. అలాగే చేర్యాల మండలం తాడూరు గ్రామం లో బ్రిడ్జి మంజూరు కాలేదు.

–శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్





‘మత్స్యా’నందం

మద్దూర్ మండలం లద్నూర్ గ్రామ చెరువు వద్ద మత్స్యకారుల సందడి కనిపిస్తోంది. చేపలు పట్టేం దుకు పోటీ పడుతున్నారు. భారీ స్థాయిలో చేపలు వలకు చిక్కుతుండటంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోతోంది. అలాగే.. వరద నీటిలో కొట్టుకొచ్చిన చేపలు పట్టేందుకు స్థానికులు ఎగబడ్డారు. - సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

‘మన బడి’ పనుల్లో అలసత్వం వద్దు

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేటరూరల్: గజ్వేల్ నియోజకవర్గంలో జరుగు తున్న మన ఊరు మనబడి పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరే ట్‌లో ఈ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మన ఊరు మన బడి పనులు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్క ఈజీఎస్ పనులు మినహా దాదాపు పూర్తి కావొచ్చాయని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు(రన్నింగ్ వాటర్), కిచెన్ షెడ్, సంపులు పూర్తి చేశాకే ప్రహరీ, అదనపు తరగతి గదులు, భోజనశాల పనులు పూర్తి చేయాల న్నారు. ఈ పథకంలో కొత్తగా చేర్చిన డైనింగ్ హాల్ పనులను పూర్తి చేయాలన్నారు. సివిల్ పనుల్లో అల సత్వం చూపే కాంట్రాక్టర్లను మార్చాలని ఆదేశిం చారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ చంద్రమోహన్ రెడ్డి, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఈడబ్ల్యుఐడీసీ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

జిల్లాలోని టీఎన్‌జీఓ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ టీఎ న్‌జీఓలకు సూచించారు. బుధవారం ఆ సంఘం సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం కలెక్టర్‌ను మర్యా దపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి విక్రం రెడ్డి, నరేష్, నగేష్, శశిధర్ పాల్గొన్నారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేటరూరల్/ ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/ సిద్దిపే టకమాన్ : జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట పోలీసు కమిషనర్ ఎన్.శ్వేత బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. గురువారం భారీ నుంచి అతి భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నందున ఎవరూ బయటకు రావద్దని తెలిపారు. పొంగిపొర్లుతున్న చెరువులు, కుంటలు, వాగులు వంకల వద్దకు వెళ్లవద్దని సూచించారు. రైతులు వ్యవసాయపనులు ఆపేయాలని చెప్పారు. కరెంటు స్తంభాలు, శిథిల భవనాలకు దూరంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల సమస్య వస్తే డయల్ 100, పోలీసు కంట్రోల్ రూం 8712667100 నెం బర్లలో సంప్రదించాలని తెలిపారు. సిద్దిపేట నుంచి వరంగల్ వెళ్లే వారు బస్వాపూర్, పోరెడ్డిపల్లి, లక్ష్మా పూర్ గ్రామాల మీదుగా వెళ్లాలని, వరంగల్ నుంచి సిద్దిపేటకు వచ్చే వారు లక్ష్మాపూర్, పోరెడ్డిపల్లి, బస్వాపూర్ మీదుగా వెళ్లాలని సీపీ సూచించారు. జిల్లాలో బుధవారం 7.28 సెం.మీ వర్షపాతం, 2.8సెం.మీ సగటు వర్షపాతం నమోదు అయ్యింది. అత్యధికంగా హుస్నాబాద్‌లో 5.82సెం.మీ, అక్క న్నపేటలో 5.74సెం.మీ, మద్దూరులో 4.71సెం .మీ, కోహెడలో 4.37సెం.మీ, దూల్మిట్టలో 4.24 సెం.మీ, కొమురవెల్లిలో 4.17సెం.మీ, నంగునూ రులో 4.11సెం.మీ వర్షపాతం నమోదు అయ్యింది.

పకడ్బందీగా పథకాల అమలు

జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేటజోన్: సంక్షేమ, అభివృద్ధి పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలో ఐదవ, ఆరవ, ఏడవ స్థాయీ సం ఘాల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భం గా రోజాశర్మ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. వారు గవర్నమెంట్ పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీ గురుకులాల విద్యార్థులు వ్యాధుల బారినపడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థుని లకు శానిటరీ క్లాత్ ప్యాడ్స్ అందించేందుకు మంత్రి హరీశ్‌రావు విన్నవించాలని సూచించారు. రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మిషన్ భగీరథ పనులు, పాఠశాలలో కిచెన్ షెడ్స్ పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు లేబర్ కార్డు అందించాలని ఆదేశించారు. జెడ్పీ సీఈఓ రమేష్, రణం జ్యోతి, కనగండ్ల కవిత, సయ్యద్ రహీముద్దీన్, ఉమ, అధికారులు పాల్గొన్నారు.

మత్తడి.. చెత్తడి

- వర్షాలకు నిండు కుండలా ఎల్లమ్మ చెరువు
- మత్తడి నీటి ప్రవాహంలో చెత్త కుప్పలు దర్శనం
- దుర్వాసనతో పర్యాటకుల పాట్లు



హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మత్తడిలో చెత్త

హుస్నాబాద్: ప్రస్తుత వర్షాలకు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నిండుకుండలా మారింది. చెరువు మత్తడి దూకుతున్న నీటిని చూసి జనం పరవశించి పోతున్నారు. కానీ మత్తడి డంపింగ్ యార్డును తల పిస్తోంది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శన మిస్తున్నాయి. చెరువు అందాలు చూడటానికి వచ్చి నవారు చెత్త నుంచి వస్తున్న దుర్వాసనకు ముక్కు మూసుకుంటున్నారు. హుస్నాబాద్ పట్టణంలో దాదాపు 7500 ఇళ్లు ఉన్నాయి. ప్రతీ రోజు ఇళ్ల నుం చి ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోల ద్వారా 9.5 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. పట్టణంలో రెండు డంపింగ్ యార్డుల కోసం నిధులు మంజూరు చేసినా స్థల కొరతతో డంపింగ్ యార్డులు నిర్మించ లేదు. దీంతో ఇళ్ల నుంచి సేకరించే చెత్తను ఎల్లమ్మ చెరువు మత్తడి ప్రాంతంలో డంప్ చేస్తున్నారు. అన్ని పట్టణాల్లో గ్రామాల్లో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను వేరుచేస్తూ ఎరువులను తయారు చేస్తున్నారు. హుస్నాబాద్ పట్టణంలో మాత్రం డంపింగ్ యార్డు లేకపోవడం తో చెత్తనంతా సమ్మక్క సారలమ్మ గద్దెల పక్కనున్న స్థలంలో, ఎల్లమ్మ చెరువు మత్తడి ప్రాంతంలో డంప్ చేస్తున్నారు.

నీరు కలుషితం

నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో హుస్నా బాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు మత్తడి ఉరక లేస్తుంది. ఈ చెరువు ద్వారా సుమారు 1,500 ఎక రాలకు సాగునీరు అందుతుంది. అలాంటి చెరువు చెత్త ద్వారా కలుషితమవుతుంది. అంతేకాకుండా చుట్టు పక్కల రైతులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఇవేమి ఆలోచించకుండా ఊరు చెత్తనంతా మత్తడి సమీపంలో వేసి చేతులు దులుపుకుంటున్నారు.

చెత్త వేయకుండా చర్యలు



ఎల్లమ్మ చెరువు మత్తడి ప్రాంతంలో చెత్త డంపింగ్ చేస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. మత్తడి ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకుం టాం. కొత్తగా విధుల్లో చేరాను. పారిశుద్ధ్యం , చెత్త సేకరణ తదితర విషయాల పై ఆరా తీస్తున్నాను. డంపింగ్ యార్డు నిర్మాణం కోసం త్వరలో స్థలాన్ని సేకరిస్తాం.

– రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్, హుస్నాబాద్

పర్యాటక కేంద్రం దిశగా ఎల్లమ్మ చెరువు

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. టూరిజం శాఖ నుంచి రూ.3 కోట్లు మం జూరు కాగా, టెండర్లు సైతం పూర్తయ్యాయి. వర్షాల కారణంగా చెరువు సుందరీకరణ పనుల్లో జాప్యం జరుగుతుంది. ఓ వైపు ప్రభుత్వం చెరువును పర్యా టక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సన్నద్ధం అవుతుం టే, మరో వైపు మున్సిపల్ అధికారులు మాత్రం మత్తడిని చెత్తగా మారుస్తోంది. వర్షం నీరు కలుషితం కాకుండా చెత్తను మరో చోట డంపింగ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

క్లుప్తంగా

గంజాయి స్వాధీనం

నిందితుడు ఒడిశా వాసి అరెస్ట్



నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ కావేరి స్టీల్ ఫ్యాక్టరీ లెబర్‌ను అరెస్ట్ చేసి, అతడి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ జయసుధ పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సమీర్‌బోయి అనే యువకుడిని అరెస్ట్ చేసి, అతడి నుంచి 124 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్‌ఐ విజయ్‌సిద్ధార్థ తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు వంటింట్లో మంటలు

నష్టం రూ.లక్ష



పెద్దశంకరంపేట(మెదక్): అగ్ని ప్రమాదంలో ఓ ఇల్లు దగ్ధమైంది. ఈ సంఘటన పెద్దశంకరంపేటలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. వెల్దేపేటలోని చిమ్మగల్లిలో చిమ్మ సత్యమ్మ నివసిస్తోంది. ప్రమాదవశాత్తు వంటింట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో టీవీ, బీరువా ఇతర సామాగ్రి పూర్తి కాలిపోయింది. గమనించిన స్థానికులు నీరు చల్లి మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదం నుంచి సత్యమ్మ ఆమె కుమారుడు సురక్షితంగా బయటపడ్డారు. సుమారు రూ.1 లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు సత్యమ్మ తెలిపింది.

యజమానిపై కేసు

పటాన్‌చెరు: బాలకార్మికుడితో పనిచేయిస్తున్న యజమానిపై బుధవారం కేసు నమోదైంది. మండలంలోని ఇస్నాపూర్ గ్రామ సమీపంలో ఉన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను హెడ్ కానిస్టేబుల్ బాలరాజ్‌తో కలిసి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వీరేశం సందర్శించారు. ఆయనకు అందిన సమాచారం మేరకు బాలకార్మికుడితో పని చేయిస్తున్న యాజమాని విద్యానంద్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల కార్మికులతో పని చేయించడం నేరమన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

మైత్రి క్రీడా భవనం అద్దాలు ధ్వంసం



ధ్వంసమైన అద్దాలు

పటాన్‌చెరు టౌన్: మైత్రి క్రీడా భవనం అద్దాలను బుధవారం గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. పట్టణంలోని మైత్రి గ్రౌండ్‌లో నూతన క్రీడా భవనాన్ని ప్రారంభించుకున్న విషయం తెలిసిందే. రోజు కార్మికులు కాపాలాగా ఉండేవారు. బుధవారం ఉదయం షిఫ్ట్‌లో భవనం వద్ద ఎవరూ లేరు. దీంతో గుర్తుతెలియని దుండగులు క్రీడా భవనం అద్దాలు ధ్వంసం చేశారు. మధ్యాహ్నం షిఫ్ట్ విధులకు వచ్చిన కార్మికుడు గ్రౌండ్ ఫ్లోర్‌లో అద్దాలన్నీ పగిలిపోయి ఉండటాన్ని గమనించి నిర్వాహకులకు సమాచారం అందించాడు. వారు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

రోగులకు ఆశాదీపం

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయి. జులై 1 నుంచి 134 ఉచిత రక్త పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చారు. అవీ పూర్తిగా ఉచితం. రోగుల నుంచి బ్లడ్ శాంపిల్స్ సేకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల ద్వారా టీ హబ్‌కు తరలిస్తారు. మరలా నివేదికలు రోగుల సెల్‌ఫోన్లకే పంపుతారు. దీనిపై కథనం..

- సిద్దిపేట టీ హబ్
- రక్త పరీక్షల సంఖ్య 57 నుంచి 134 పెంపు
- సెల్‌ఫోన్‌లకే పీహెచ్‌సీల రోగుల రిపోర్టులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



టీ హబ్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సిద్దిపేటకమాన్: రక్త పరీక్షలు కోసం ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్లు, ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లి వేలు ఖర్చు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు. కానీ ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవ, కృషితో సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల అనుబంధ జనరల్ ఆస్పత్రి ఆవరణలోని టీహబ్ (తెలంగాణ టయాగ్నోస్టిక్ హబ్)లో అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు.

57 నుంచి 134 రకాల పరీక్షలు

పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో 2020 డిసెంబర్‌లో టీహబ్ (తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్)ను మంత్రి హరీశ్‌రావు కృషితో ఏర్పాటు చేశారు. గత నెల వరకు 57 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తుండగా, జులై 1 నుంచి 134కు పెంచారు. అవి ఉచితంగా లభిస్తున్నాయి. సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం, దీనికి అనుబంధంగా 100 పడకల అనుబంధ జనరల్ ఆస్పత్రి ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందిస్తున్నారు. దీంతో ఇక్కడికి వచ్చేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

సిద్దిపేట జిల్లాలోని 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 సీహెచ్‌సీలు, జిల్లా, బోధన ఆస్పత్రి, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, సబ్ సెంటర్ల ద్వారా రక్త నమూనాలు (బ్లడ్ శాంపిల్స్) సేకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల ద్వారా జిల్లా కేంద్రంలోని టీహబ్‌కు తరలిస్తున్నారు. అక్కడి వైద్యసిబ్బంది రిపోర్టులను పేషెంట్ల సెల్‌ఫోన్‌కు, సంబంధిత పీహెచ్‌సీలకు పంపిస్తున్నారు. దీంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2.56లక్షల మందికి 49.75 లక్షల పరీక్షలు

జిల్లా కేంద్రం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన టీహబ్ ద్వారా 2020 డిసెంబర్ 30వ తేదీ నుంచి ఇప్పటి వరకు 2,56,694 మంది పేషెంట్ల నుంచి రక్తనమునాలు సేకరించి 49.75లక్షల పరీక్షలు ఉచితంగా నిర్వహించి రిపోర్టులు అందజేశారు. సిద్దిపేట టీహబ్‌లో సీబీపీ, షుగర్, కిడ్నీ, లివర్ పనితీరు, థైరాయిడ్, డయాబెటిక్ ప్రొఫైల్, లీనల్ ఫంక్షన్స్, లిపిడ్ ప్రొఫైల్, సీరమ్, గ్లూకోజ్, మలేరియా, డెంగీ, చికున్ గున్యా, హైపటైసిస్ బి, బయోకెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగంలోని పలు టెస్టులు మొత్తంగా 134 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు.

ఆరోగ్యానికి పెద్దపీట



సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల అనుబంధ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన టీ హబ్‌లో 134 పరీక్షలు ఉచితంగా నిర్వహించి రిపోర్టులు అందజేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. పీహెచ్‌సీల్లో సేకరించిన శాంపిల్స్ టీహబ్‌కు తరలించి అక్కడ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

– హరీశ్‌రావు, ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

సద్వినియోగం చేసుకోవాలి



అన్ని విభాగాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారు. అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నాం. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై మంత్రి హరీశ్ రావు ఎప్పటికప్పుడూ ఆరా తీస్తున్నారు. వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– డాక్టర్ కిషోర్‌కుమార్, సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి

మా కొడుకును బతికించరూ..

- బ్రెయిన్ ఆపరేషన్‌కు రూ.4లక్షలు అవసరం
- దాతలు సాయం కోసం రోహిత్ కుటుంబం ఎదురుచూపు



ఆస్పత్రిలో రోహిత్, ఆదుకోవాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు

జిన్నారం(పటాన్‌చెరు): మా కొడుకును బతికించరూ అంటూ బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌కు చెందిన సుభాష్, మంజుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌కు చెందిన సుభాష్, మంజుల కుమారుడు రోహిత్ (27) పరిశ్రమలో విధులు ముగించుకొని వస్తుండగా జరిగిన ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో రోహిత్ చికిత్స పొందుతున్నాడు. రోహిత్ బ్రెయిన్ ఆపరేషన్ కోసం రూ.8లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు చెప్పారు. అప్పులు చేసి రూ. 4లక్షలు ఆపరేషన్ కోసం తల్లిదండ్రులు ఆస్పత్రిలో చెల్లించారు. మరో రూ.4లక్షలు అవసరం కాగా సాయం చేయాలనుకునే దాతలు 9666 493043 నంబర్లో సంప్రదించాలని కోరుతున్నారు. బొల్లారంలోని బీజేపీ నేత ఆనంద్‌కృష్ణారెడ్డి రూ.10వేల సాయాన్ని అందించారు.

ఉమ్మడి పౌరస్మృతి సాధ్యం కాదు

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవికుమార్



మాట్లాడుతున్న రవికుమార్

సిద్దిపేటఅర్బన్: భిన్నత్వంలో ఏకత్వం, విభిన్న జాతులు, సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన లౌకిక భారతదేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు సాధ్యం కాదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవికుమార్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో మత విభజనలు తీసుకువచ్చి లౌకికత్వానికి ముప్పు వాటిల్లేలా చేస్తున్న శక్తుల ఆటలు సాగనివ్వకుండా అడ్డుకోవాలని ప్రజలను కోరారు. మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి పాల్గొన్నారు.

సీఐ,ఎస్‌ఐల బదిలీలు

సిద్దిపేటకమాన్: సిద్దిపేట కమిషనరేట్‌లోని కమ్యూనికేషన్ విభాగ సీఐ మల్లయ్య వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ చేశారు. అలాగే వెయిటింగ్‌లో ఉన్న సీఐ భిక్షపతిని సిద్దిపేట కమిషనరేట్ కమ్యూనికేషన్ విభాగానికి బదిలీ అయ్యారు.

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న 13 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ సీపీ ఎన్.శ్వేత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌ఐ గంగరాజు భూంపల్లి నుంచి దుబ్బాకకు, నరేష్ గజ్వేల్ టౌన్ నుంచి మిరుదొడ్డికి, పర్శరాములు వీఆర్ మెదక్ నుంచి గజ్వేల్ టౌన్‌కు, చంద్రమోహన్ కొమురవెల్లి నుంచి జగదేవ్‌పూర్‌కు, శ్రీనివాస్ సిద్దిపేట వీఆర్ నుంచి సిద్దిపేట టూటౌన్‌కు, నరేందర్‌రెడ్డి కోహెడ నుంచి బెజ్జంకి, విజయ్‌భాస్కర్ సీఎస్‌బీ, అటాచ్‌డ్‌టు టూ సిద్దిపేట టూటౌన్ నుంచి గౌరారం, బాలక్రిష్ణ సిద్దిపేట కమిషనరేట్ నుంచి సీఎస్‌బీ సిద్దిపేటకు, రంజిత్‌రెడ్డి కమిషనరేట్ నుంచి సిద్దిపేట వన్ టౌన్‌కు, సుభాష్‌గౌడ్ సిద్దిపేట కమిషనరేట్ నుంచి చిన్నకోడూర్‌కు, మోహన్‌రెడ్డి కమిషనరేట్ నుంచి రాజగోపాల్‌పేటకు, భువనేశ్వర్‌రావు కమిషనరేట్ నుంచి భూంపల్లికి, శంకర్ కమిషనరేట్ నుంచి మర్కూక్‌కు బదిలీ చేస్తూ ఉత్వర్వులను శ్వేత ఇచ్చారు.

బీడీ కార్ఖానాలకు అనుమతి లేకుంటే చర్యలు

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్

దుబ్బాక: అనుమతి లేకుండా బీడీ కార్ఖానాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్, రామకృష్ణ హెచ్చరించారు. పట్టణంలో పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న కార్ఖానాను బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఓ ఇంట్లో చెర్వాపూర్‌కు చెందిన దుంపటి స్వామి కార్ఖానాను నడుపుతున్నాడని బీడీవర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దికొండ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారన్నారు. తనిఖీల్లో కార్ఖానాకు అనుమతులు లేవని తేలిందని చెప్పారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత ఆదేశాల మేరకు దానిని సీజ్ చేసి స్వామి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మూడు తునికాకు డాగులను, సుమారు 20 కిలోల తంబాకు, సుమారు 2 లక్షల బీడీలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

భూ తగాదాతోనే ఆటో దగ్ధం

నిందితుడి అరెస్ట్

కొండాపూర్(సంగారెడ్డి): ఈ నెల 3న మారేపల్లిలో ఆటో దగ్ధం కేసులో నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. కొండాపూర్ ఎస్సై వినయ్‌కుమార్ కథనం ప్రకారం.. మారేపల్లికి చెందిన బోడ నర్సింలుకు చెందిన ఆటోను పటాన్‌చెరులో నివాసం ఉంటున్న మణిదీప్ అతడి స్నేహితుడు ప్రసన్నకుమార్ స్కూటీపై వచ్చి పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. సీసీ కెమెరాల సహాయంతో మణిదీప్‌ను గుర్తించి విచారించగా గతంలో భూమి విషయంలో తగాదాలు ఉన్న నేపథ్యంలో ఈ ఘటనకు పాల్పడినట్లు అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మరో నిందితుడు ప్రసన్నకుమార్ పరారీలో ఉన్నాడన్నారు.

సర్పంచ్‌వి నిరాధార ఆరోపణలు

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

తొగుట(దుబ్బాక): ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో కిషన్‌పై నిరాధార ఆరోపణలు చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన చందాపూర్ సర్పంచ్ నర్సింలుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. తన విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందిన దళిత అధికారిని ఎంపీడీవో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నావని మాట్లాడటం సర్పంచ్‌కు తగదన్నారు. తప్పుడు ఆరోపణలు చేసిన సర్పంచ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ఒకరికి తీవ్రగాయాలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు) : కారు, బైకును ఢీకొట్టిన సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. తెల్లాపూర్ నుంచి గోపన్‌పల్లి తండా వెళ్లే మార్గంలో కారు, బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

యువకుడికి గాయాలు

పాపన్నపేట(మెదక్): బైక్‌పై నుంచి పడి ఓ యువకుడికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని కొడుపాకలో బుధవారం జరిగింది. నార్సింగికి చెందిన దారబోయిన సాయిలు కొడుపాక నుంచి సొంతూరుకు బైక్‌పై వెళ్తున్నాడు. స్థానిక ఉన్నత పాఠశాల వద్దకు వచ్చేసరికి వాహనం అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అతడి కుటుంబీకులకు ఫోన్ చేసినా స్పందించలేదు. యువజన సంఘ సభ్యుడు హన్మంతు 108కు సమాచారం అందించి మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చేపలు తెచ్చిన తంటా

కత్తితో దాడి.. వ్యక్తికి గాయాలు



గాయపడ్డ భాస్కర్

హుస్నాబాద్‌రూరల్: ఒక వ్యక్తిపై ఇద్దరు కత్తి, కర్రతో మంగళవారం రాత్రి దాడి చేశారు. ఈ దాడిలో అతడి తలకు గాయమైంది. ఈ ఉదంతం తోటపల్లిలో మంగళవారం జరిగింది. చేపలు పట్టే వాగు వద్ద వీరన్నకు, సంపత్‌కు గొడవైంది. ఈ గొడవలో సంపత్‌కు గాయాలయ్యాయి. అనంతరం ఆయన చికిత్సపొందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తర్వాత సంపత్ బంధువులు భాస్కర్, మరొక వ్యక్తితో కలిసి వీరన్నపై దాడికి వెళ్లారు. వీరన్న, భాస్కర్ మధ్య గొడవ జరుగుతోంది. ఈ గొడవ విషయం వీరన్న కుటుంబసభ్యులతో అతడి వెంట ఉన్న వ్యక్తి చెప్పారు. వీరన్న తండ్రి మల్లేశం, సోదరుడు రమేశ్ కత్తి, కర్ర తీసుకొని గొడవ పడుతున్న స్థలానికి చేరుకొని భాస్కర్ పై దాడి చేశారు. ఈ ఘటనలో భాస్కర్‌కు తల పగిలింది. దీనిపై స్థానికులు పోలీసులకు, భాస్కర్ కుటుంబీకులు సమాచారం అందించారు. భాస్కర్ కుటుంబీకులు అతడిని ఆస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ పీ మహేశ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ధరణి రద్దు చేస్తాం : వీహెచ్



గజ్వేల్‌లో మాట్లాడుతున్న హనుమంతరావు

- కుటుంబపాలనలో బీసీలకు దక్కని ప్రాధాన్యత
- ఓట్ల కోసమే బీజేపీ డ్రామా

గజ్వేల్‌రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని రాజ్యసభ మాజీ సభ్యుడు వీహెచ్ (వీ. హనుమంతరావు) స్పష్టం చేశారు. కుటుంబ పాలనతో రాష్ట్రంలో బీసీలకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, ఆదర్శంలోనే కాదు అవినీతిలోనూ తెలంగాణ నంబర్‌వన్‌గా మారిందని విమర్శించారు. పట్టణంలో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఆయనతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై హఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ఒకే కుటుంబం పాలన సాగిస్తోందని, బీసీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. గజ్వేల్‌లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వారు నిలదీస్తారని కామారెడ్డిలో పోటీ చేస్తాడని ఊహాగానాలు వస్తున్నాయన్నారు. 1981లో ఇందిరాగాంధీ పంపిణీ చేసిన భూమిని ఎస్సీలకు కేటాయిస్తే వాటిని సైతం తిరిగి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకుంటుందని, తాము అధికారంలోకి వస్తే తిరిగి వారికే అప్పగిస్తామన్నారు. బీసీలను ముఖ్యమంత్రి చేస్తామని వారి ఓటు బ్యాంకు కోసమే బీజేపీ కొత్త డ్రామాలాడుతోందని విమర్శించారు.

ఆత్మ గౌరవ సభకు హాజరైన వీహెచ్

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని రాంచంద్రాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ ఆత్మ గౌరవయాత్రకు మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు హాజరయ్యారు. ఇంటింటా తిరిగారు. అంతకు ముందు పార్టీ జెండాను ఎగుర వేశారు.

కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మొనగారి రాజు, నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

జగదేవ్‌పూర్(గజ్వేల్): రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేదల కోసం పనిచేస్తే బీఆర్‌ఎస్ పెద్దల కోసం పనిచేస్తోందని, ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయమే జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనుమంతరావు అన్నారు. బుధవారం కుకునూర్‌పల్లి మండలం రామచంద్రాపూర్‌లో గజ్వేల్ ఆత్మ గౌరర యాత్ర చేపట్టారు. యాత్రలో హనుమంతరావు పాల్గొని గ్రామంలో పర్యటించారు.

రియల్ మోసం

- పోలీసులకు శేరిపల్లి రైతుల ఫిర్యాదు
- న్యాయం చేయాలని విన్నపం



మాట్లాడుతున్న శేరిపల్లి రైతులు

చిన్నశంకరంపేట(మెదక్): తమకు తెలియకుండా భూములకు చెందిన పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్‌లు అందించి విక్రయించినట్లు రియర్‌వ్యాపారులు ఒప్పంద పత్రాలను సృష్టించారని, అలాగే భూ విక్రయ ఒప్పందం చేసుకొన్న సదరు వ్యక్తి తమకు నోటీసులు ఇచ్చాడని, తమకు న్యాయం చేయాలని శేరిపల్లి గ్రామ రైతు కోరుతున్నారు. బుధవారం చిన్నశంకరంపేట పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. విషయానికొస్తే.. మండలంలోని మిర్జాపల్లి గ్రామశివారులోని 67 సర్వేనంబర్‌లో నార్సింగి మండలం శేరిపల్లి గ్రామ రైతులైన మంగలి వెంకటేశం, మార్గం రామకిష్టయ్య, శ్రీశైలం, చింతల శ్రీనివాస్, సంతోషకుమారి, మ్యాదరి ఎల్లయ్య, తాళ్ల వెంకటేశంలకు వ్యవసాయ భూములున్నాయి. అయితే భూ విక్రయ ఒప్పందం చేసుకుని డబ్బులు తీసుకున్న తాము వెంటనే మిగత డబ్బులు తీసుకుని భూములు రిజిస్టర్ చేయాలని హైదారాబాద్‌కు చెందిన శ్రీనివాస్‌రావు రైతులకు లీగల్ నోటీస్‌లు పంపించాడు. దీంతో ఆందోళనకు గురైన రైతులు, శ్రీనివాస్‌రావు ఎవరో కూడా తెలియదని, తమకే తెలియకుండా ఒప్పంద పత్రాలు సృష్టించి డబ్బులు కాజేసిన వ్యక్తులతోపాటు నోటీస్ అందించిన రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని రైతులు పోలీస్‌లను కోరారు.

పాలిటెక్నిక్ విద్యార్థిని అదృశ్యం

హుస్నాబాద్‌రూరల్: పాలిటెక్నిక్ విద్యార్థిని అదృశ్యమైంది. ఎస్‌ఐ మహేశ్, విద్యార్థి తండ్రి కథనం ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన విద్యార్థిని పాలిటెక్నిక్ మానేసి ఇంటర్ చదవడానికి టీసీ తీసుకునేందుకు మంగళవారం తన తండ్రితో హుస్నాబాద్ వచ్చింది. సాయంత్రం తిరుగు పయనంలో ఆమెను తన బంధువుల ఇంటి వద్ద వదిలి తండ్రి ఒక్కడే కరీంనగర్ చేరుకున్నాడు. బుధవారం బంధువులు కరీంనగర్ బస్సు ఎక్కించి యువతిని పంపారు. కాగా తండ్రి యువతికి కాల్‌చేయగా స్విచ్ఛాఫ్ వస్తోంది. వెంటనే తండ్రి హుస్నాబాద్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

19 సిమ్‌కార్డులు.. 19వేల ఫోన్‌కాల్స్

- ఆన్‌లైన్‌లో అశ్లీల వీడియోలతో యువతకు ఎర
- బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు
- 8 మంది నిందితుల అరెస్టు
- 11 ఫోన్లు, 19 సిమ్‌కార్డులు, 7 పాసు పుస్తకాలు, 7 ఏటీఎం కార్డులు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేశ్, తొగుట సీఐ కమలాకర్, ఎస్‌ఐ అరుణ్‌కుమార్

రాయపోలు (దుబ్బాక): ఆన్‌లైన్‌లో అశ్లీల వీడియోలతో యువకులకు వల వేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. ఫేక్ ప్రొఫైల్‌తో చాట్ చేసి న్యూడ్ చాట్ ద్వారా యువకులను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న వారి ఆటలకు పోలీసులు అడ్డుకట్ట వేశారు. వీరు 19 వేల ఫోన్‌కాల్స్ చేసి సైబర్ నేరానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. గజ్వేల్ ఏసీపీ రమేశ్, తొగుట సీఐ కమలాకర్, బేగంపేట ఎస్‌ఐ అరుణ్‌కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆన్‌లైన్‌లో యువతకు గాలం వేస్తున్న పలు ఫిర్యాదులపై విచారణ జరిపిన బేగంపేట పోలీసులు గత నెల 20 జగిత్యాలకు చెందిన ఆరెపల్లి అభిషేక్, హుజూరాబాద్‌కు చెందిన బాషబోయిన అభినాశ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కేసును లోతుగా దర్యాప్తు చేయాలని సిద్దిపేట పోలీసు కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు.. తొగుట సీఐ కమలాకర్, బేగంపేట ఎస్‌ఐ అరుణ్‌కుమార్ కేసును దర్యాప్తు చేశారు. ఇందులో మరికొంత మంది యువకుల పాత్ర ఉన్నట్లు ఆధారాలు లభించాయి. జల్సాలకు అలవాటు పడి సోషల్ మీడియాను వేదిక చేసుకుని ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా యువతకు గాలం వేసి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్‌కు చెందిన కుర్మ నవీన్ (21), చుంచనకోట మహేశ్‌గౌడ్ (24), మల్లప్పగారి కార్తీక్‌రెడ్డి (23), శిలవేరి భిక్షపతి (22), మహ్మద్‌షాపూర్‌కు చెందిన చింతకింది ప్రభాకర్ (20), అన్నారెడ్డిగారి శివప్రసాద్ (21), అన్నారెడ్డిగారి శివకుమార్‌రెడ్డి (20), అన్నారెడ్డి గారి కరుణాకర్‌రెడ్డి (22) తప్పుడు వివరాలతో ఆన్‌లైన్ యాప్‌లలో అమ్మాయిల పేర్లతో ఖాతాలు తెరిచి, షేర్ చాట్ ద్వారా అశ్లీల ఫొటోలు, న్యూడ్ చాట్ చేసి యువతకు గాలం వేస్తున్నట్లు గుర్తించారు. తర్వాత వారిని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. అనంతరం ఆ మొబైల్ నంబర్‌ను స్విచ్ఛాఫ్ చేసి మరో కొత్త నంబరుతో చాట్ చేస్తున్నారు. డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకుంటున్నారు. బుధవారం నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 11 మొబైల్ ఫోన్లు, 19 సిమ్‌కార్డులు, 7 బ్యాంకు ఖాతా పాసుపుస్తకాలు, 7 ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు.